అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 29 నవంబర్ 2023 పేజీలు : 04

పారదర్శకతతో ఓటర్ల జాబితా తయారు చేయండి

- ఎలక్ట్రోరల్ అబ్జర్వర్ మురళీధర్ రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎలక్ట్రోరల్ అబ్జర్వర్ మురళీధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

శ్రీసత్యసాయిజిల్లా, నవంబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి: ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు సంబంధించి పక్కాగారికార్డులు నిర్వహించాలని, పారదర్శకతతో ఎక్కడా ఎలాంటి తప్పులు దొర్లకుండా ఓటర్ల జాబితాను తయారు చేయాలని ఎలక్ట్రోరల్ అబ్జర్వర్, ఎపిఎంఎస్ఐడిసి మేనేజింగ్ డైరెక్టర్ మురళీధర్ రెడ్డి అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల ఈఆర్‌ఓ, ఎఇఆర్‌ఓలను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన సమావేశం మందిరంలో ఆయన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల అధికారులతో జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, డిఆర్‌ఓ కొండయ్య, స్వీప్ అధికారి శివరంగప్రసాద్ తదితరులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలనెఉ తప్పక వంద శాతం పాటిస్తూ ప్రొసీజర్ ప్రకారం అనుసరించాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతోను, ఈఆర్‌ఓ, ఎఇఆర్‌ఓలతో మొదటి సమావేశం నిర్వహిస్తున్నామని, వచ్చే సమావేశాల్లో క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితాను పరిశీలిస్తామన్నారు. వచ్చిన క్లెమ్స్‌ను పెండింగ్‌లో ఉంచకుండా ప్రొసిజర్ ప్రకారం క్లియర్ చేసుకోవానలి, ఓటర్ల జాబితా నమోదుకు సంబంధించి 100, తొలగింపులకు సంబంధించి 100, చేర్పులు మార్పులకు సంబంధించి 50 క్లెమ్స్‌ను ర్యాండమ్‌గా తనిఖీ చేస్తానన్నారు. పలు విషయాల్లో దిశానిర్దేశ్యం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటర్ల జాబితాలో తొలగింపు, నమోదుపై సాధారణ రీతిలో నోటిమాటకాకుండా నిర్దిష్టమైన ఆధారాలతో రాతపూర్వకంగా ఫిర్యాదులు అందిస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారు. తప్పుడు సమాచారం, ఫిర్యాదులు అందిస్తే సెక్షన్ 31,1950 ప్రకారం సంబంధిత వ్యక్తులపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరణించిన వారి ఓట్లు ఉంటే సంబంధిత సమాచారం ఇస్తే పంచనామా నిర్వహించి ఓటర్ల జాబితానుండి తొలగిస్తామన్నారు. రాజకీయపార్టీల నాయకులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించి అన్ని వివరాలు తెలియజేస్తున్నామని, ఫారం 6,7,8 క్లెమ్స్, అభ్యంతరాలకు సంబంధించి ఫోటో సిమిలర్ ఎంట్రిస్, డిఎస్ఇలు, జింక్ క్యారెక్టర్స్, అనోమలిస్, పదిమంది ఓటర్లు ఉన్న జాబితాలకు నోషనల్ నెంబర్లు ఇవ్వడం, జెండర్ రేషియో, ఎపిక్ జనరేషన్, తదితర అంశాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా తరపున పల్లె రఘునాథ్ రెడ్డి, సిపిఎం ఇంతియాజ్, వైఎస్ఆర్‌సిపి పి.రంగారెడ్డి, బిజెపి బిఎస్ఎన్‌రాజు, కాంగ్రెస్ గౌస్‌బాషా, జనసేన అబ్దుల్లా, ఆర్‌డిఓలు కదిరి వంశీకృష్ణ, ధర్మవరం రమేష్ రెడ్డి, పుట్టపర్తి భాగ్యరేఖ, మడకశిర, పెనుకొండ, ధర్మవరం కదిరి, పుట్టపర్తి వివిధ మున్సిపాలిటీల కమీషనర్లు, తహశీల్దారు , ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్‌లు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లోమీడియా దుష్ప్రచారాలను సోషల్ మీడియాలో తిప్పికొట్టండి

- 2024 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేస్తూ మళ్లీ జగనన్నను సీఎం చేద్దాం
- నేడు కళ్యాణదుర్గం నియోజకవర్గ సోషల్ మీడియా సమావేశంలో మంత్రి ఉషాశ్రీ చరణ్

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఉషాశ్రీ చరణ్ , పాంప్లెట్లను చూపుతున్న వైకాపా నేతలు

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 28 ప్రభాతవార్త పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వైఎస్ఆర్‌సిపి సోషల్ మీడియా సభ్యులతో ఆత్మీయ సమావేశంను రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి కె.వి.ఉషాశ్రీ చరణ్, పార్టీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజాసంక్షేమపాలనే లక్ష్యంగా ప్రజలకు నిరంతరం సంక్షేమ పథకాలు అందిస్తున్న మన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వారిపై ఎల్లో మీడియా అసత్య ప్రచారాలు చేస్తోందన్నారు. కావున ప్రతి ఒక్కరూ వైఎస్ఆర్‌సిపి పార్టీ సోషల్ మీడియా వేదికగా ఎల్లో మీడియా అసత్య ప్రచారాలను సోషల్ మీడియాలో తిప్పికొడుతూ రానున్న 2024 ఎన్నికల్లో మన పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సైనికుడిలా పని చేస్తూ మళ్లీ సీఎంగా మన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకుందామని పిలుపునిచ్చారు.

రాష్ట్ర గవర్నర్‌ను కలిసిన విసిరంగ జనార్ధన్

అనంతపురం సిటీ, నవంబర్ 28 ప్రభాతవార్త రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను జెఎన్‌టియు విసి రంగ జనార్ధన్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను విసి రంగ జనార్ధన్ కలిసి జెఎన్‌టియు స్నాతకోత్సవానికి అంగీకారాన్ని కోరుగా గవర్నర్ సానుకూలంగా స్పందించి స్నాతకోత్సవం జరుపుకునేందుకు అంగీకారం తెలిపినట్లు విసి రంగ జనార్ధన్ పేర్కొన్నారు. త్వరలోనే స్నాతకోత్సవంకు సంబంధించిన తేదిని ఖరారు చేస్తామని విసి రంగ జనార్ధన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విసితోపాటు రిజిస్ట్రార్ శశిధర్, గవర్నర్‌ను కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చాలు అందించారు.

రాష్ట్ర గవర్నర్‌ను సన్మానిస్తున్న జెఎన్‌టియు విసి

నిబంధనలు లేవు...వివక్ష లేదు...కాలవ

ప్రజలు, పార్టీ శ్రేణులతో కాలవ

భవిష్యతుకు గ్యాయరెంటీ పథకాలు వివరిస్తున్న కాలవ

డి.హిరేహాళ్ నవంబరు 28 ప్రభాతవార్త తెలుగుదేశం పార్టీ వచ్చే ఎన్నికల్లో బలపరచి చంద్రబాబునాయుడు ను ముఖ్యమంత్రిగా దీవిస్తే ఎలాంటి నిబంధనలు, వివక్ష లేకుండ సంక్షేమ పథకాలు అమలు పరచి అర్హులందరికి అందిస్తామని మాజీమంత్రి, తెదేపా రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన డి.హిరేహాళ్ మండలం మల్లికేతి, నాగలాపురం గ్రామాల్లో తెదేపా మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, మండల బూత్ కమిటీల కన్వీనర్ పాటిల్ మోహన్‌రెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వహించిన భవిష్యత్తుకు షూరిటీ ఇది బాబు గ్యారెంటి కార్యక్రమంలో కాలవ ముఖ్య అతిథిగా పాల్గొని ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలు గురించి వివరించి వచ్చే ఎన్నికలో తెదేపాకు ఓటు వేయాలని తెలిపారు. ఈ నేపథ్యంలో ముందుగా జ్యోతిబాపూలే వర్ధంతిని పురస్కరించుకుని మల్లికేతి గ్రామంలో తెదేపా నాయకుడు పెద్ద గవిశిద్దప్ప ఇంటి ఆవరణలో ఏర్పాటుచేసిన జ్యోతిబాపూలే చిత్రపటంకు పార్టీ శ్రేణులతో కలసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాగలాపురం గ్రామంలో పార్టీ శ్రేణులతో కలసి గ్రామ దేవత పెద్దమ్మ అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేయించి ఆయా గ్రామాలకు చెందిన పార్టీ మద్దతు దారులు, ఆ పార్టీ శ్రేణులతో కలసి ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందిస్తూ తెదేపాకు ఓటు వేయాలని కోరారు. తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబునాయుడు ముఖ్య మంత్రిగా మహాశక్తి, యువగళం, అన్నదాత, ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం, ఉచిత సిలండర్లు, నీటి కుళాయిలు, స్త్రీలకు ఉచిత బస్సు ప్రయాణం లాంటి సంక్షేమ పథకాలు అమలు పరుస్తామని ప్రజలకు వివరించారు. తెలుగుదేశం పార్టీ అమలు పరచనున్న ఈ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి రూ.1.22 లక్షలు లబ్ది చేకూరుతుందని ప్రతి ఒక్కరు తెదేపా కు మీ ఓటుతో మద్దతు అందించి సుపరిపాలనకు చేయూతనిచ్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంను దుష్ట పాలన నుండి విముక్తి చేద్దామని కాలవ తెలిపారు. మల్లికేతి గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు, సర్పంచి సలహాదారులు బోయ మల్లికారుజన మాజీ మంత్రి కాలవ ను తన స్వగృహంకు సాదారంగా ఆహ్వానించి సన్మానించి వ్యక్తిత్వం తరువాతే రాజకీయాలని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు గంగాధర, మొండి మల్లికార్జున, మాజీ ఎంపీపీ ఎన్.పుష్పావతి, మాజీ ఎంపీటీసీ వెంకటేశులు, పార్టీ శ్రేణులు నారాయణస్వామి, మరిస్వామి, కల్యం తిప్పేస్వామి, నాయవాది మొండి నాగరాజు, రామాంజనేయులు, మల్లికార్జునగౌడ్, మల్లికార్జునరెడ్డి, తిమ్మయ్య, తిమ్మలాపురం రామాంజనేయులు, బొజ్జయ్య, గోపాల్‌రెడ్డి, గూళిప్ప, మంజునాథ, హనుమంతు, శంకర్, కణేకల్లు సుదర్శన్, తాయప్ప, బీబీఆర్, రాజు, బించె బసప్ప, సోమనగౌడు, పంపాపతిస్వామి తదితరులు పాల్గొన్నారు.

కాలవను సన్మానిస్తున్న వైకాపా నాయకుడు

తెలుగుదేశం పతనం ఖాయం...కాపు

గడప గడప కార్యక్రమంలో ఎమ్మెల్యే కాపు, వైకాపా శ్రేణులు

ఓబుళాపురం సచివాలయం వద్ద వైకాపా జండా ఆవిష్కరిస్తున్న పార్టీ శ్రేణులు

డి.హిరేహాళ్ నవంబరు 28 ప్రభాతవార్త వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పథనం తప్పదని ఆ పార్టీ మునుగుతన్న నావని రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ కాపు రామచంద్రారెడ్డి జోశ్యం చెప్పారు. మంగళవారం డి.హిరేహాళ్ మండలం మురడి గ్రామంలో వైకాపా మండల కన్వీనర్ వన్నూరుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కాపు వైకాపా జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, రాయదుర్గం మార్కెట్‌యార్డ్ ఛైర్మెన్ బోజరాజునాయక్ లతో కలసి పాల్గొని ప్రసంగించారు. మాటతప్పని మడమతిప్పని మన ముఖ్యంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలు, మెనీపెస్టోలో చెప్పిన నవరత్నాలతో పూర్తి స్థాయిలో హామీలు అమలు పరచి అర్హులకు అందించిడంతో లబ్ది పొందిన ప్రతి ఒక్కరు వైకాపాకు అండగా ఉన్నారని వారు తెలిపారు. రాష్ట్రంలో నాడు-నేడుతో విద్యాభివృద్ధి, అందరికీ అందుబాటులో వైద్యం, సచివాలయాలతో ప్రజల ముంగిటకే పాలన, బుడుగు, బలహీన వర్గాల వారికి రాజకీ ప్రాధాన్యత, మారు మూల ప్రాంతాల అభివృద్ధి, సంక్షేమంతో మరువ లేనిదని అందుకే అన్ని సామాజిక వర్గాల వారు పార్టీకి, సి.ఎం.కు చేయూతనిచ్చి మేమున్నామన్న ధైర్యాన్నిస్తున్నారని వారు ఈ సందర్భంగా చెప్పారు. జగనన్న పాలనలలో లబ్ది పొందని కుటుంబం లేదని అర్హులైన అన్ని సామాజిక వర్గాల ప్రజలు, రైతులు అందరని ఆదుకున్న ఘనత వైకాపా ప్రభుత్వందేనని అందుకే పార్టీని అక్కున చేర్చుకుంటూన్నారని వారు తెలిపారు. జగన్ పథకాలు, సంక్షేమం, అభివృద్ధి నచ్చి నేడు మురడి లో తెదేపాకు చెందిన ధనుంజయ, తిప్పేస్వామి, వెంకటేశులు, పరమేశ్వర్, లక్ష్మన్న, హనుమంతు, తమ్మేపల్లికి చెందిన చంద్ర, సత్యప్ప కుటుంబాలు వైకాపాలో చారాయన్నారు. అనంతరం మండల పరిధిలోని ఓబుళాపురం గ్రామ సచివాలయ ఆవరణలో సర్పంచి మల్లికార్జున ఆధ్వర్యంలో వైకాపా శ్రేణులు పార్టీ జండాను ఆవిష్కఇంచి వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర ంచిలు శ్రీనివాసులురెడ్డి, మల్లికార్జున, గంగప్ప, రుద్రేష్, కోఆప్షన్ సభ్యులు అబీబుల్లా, యాదవ సంఘం అధ్యక్షులు సురేష్‌యాదవ్, పార్టీ శ్రేణులు పద్మనాభరెడ్డి, సింగాడి జగదీష్, మైనార్టీ నాయకుడు రహంతుల్లా, కాదలూరు హనుమంతరెడ్డి, పాటిల్ సందీప్‌రెడ్డి, సింగాడి మంజునాథ్, ధర్మనగౌడ్, విజయ్‌గౌడ్, సురేష్, బొమ్మన్న, నాగరాజు, నాగయ్య, నల్లబండ్ల వండ్రప్ప, శిరామరెడ్డి, పెద్ద ఆంజనేయులు, ఖాసీంపీర, జిన్న బసవనగౌడ్, ప్రకాష్‌రెడ్డి, పాలాక్షి, మరిస్వామి, వలంటీర్లు పాల్గొన్నారు.

రైతుల కళ్ళల్లో ఆనందం చూడడమే...జగనన్న లక్ష్యం

- వ్యవసాయానికి పగటిపూట 9 గంటలు నాణ్యమైన విద్యుత్తు - ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

ఓబుళదేవరచెరువు, నవంబర్ 28, ప్రభాతవార్త : లోవోల్టేజి సమస్యతో పంటలు ఎండిపోకుండా పగటిపూటే నాణ్యమైన విదు ్యత్తును సరఫరా చేసి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి కరువుకు ఆలవాలంగా ఉన్న నల్లమాడ, ఓడీసీ, అమడగూరు ప్రాంతంలోని బీడు భూములను సస్యశామలం చేసి రైతుల కళ్లలో ఆనందం చూడడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యం అని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సిఎం క్యాంపు కార్యాలయం నుండి ముఖ్యమంత్రి జగన్‌మో మన్‌రెడ్డి రూ 27.66 కోట్ల నిధులతో 132/33కేవి విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణానికి వర్చుల్ విదానంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మండల కే ంద్రంలోని వైఎస్సార్ సర్కిల్‌లోని మైదానంలో ట్రాన్స్ మిషన్ కార్పోరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో వర్చువల్ విధానంలో ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ వెనుకబ డిన ప్రాంతాలైన అమడగూరు, ఓడీసీ, నల్లమాడ మండలాల్లో లోవోల్టేజి సమస్య తో పంటలు ఎండిపోతున్న విషయాన్ని విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ద్వారా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. ఈ విషయంపై సిఎం జగన్‌మోహన్‌రెడ్డి స్పందించి ప్రత్యేక చొరవ తీసుకుని మూడు మండలాలను అనుసంధానం చేస్తూ ఓడీసి కేంద్రంగా 132/33 కేవి విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మించేందుకు సిఎం అంగీకారం తెలిపారన్నారు. రైతుల కలను సాకారం చేస్తూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రూ 27.66 కోట్ల నిధులతో విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేశారన్నారు. 132/33 కేవి సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తి అయితే సమీపంలోని 9 సబ్ స్టేషన్ల పరిధిలోని 11 వేల వ్యవసాయ సర్వీసులకు పగటిపూటే 9 గంటల నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయడం జరగుతుందన్నారు. వ్యవసా యం గిట్టుబాటుకాక ఇతర ప్రాం తాలకు వలస వెళ్లిన రైతులు తమ గ్రామాలకు చేరుకు ని పంటలు సాగు చేసి సిరులు పండి ంచాలని ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి ఆకాంక్షించారు. అనం తరం అధికారులు, నాయకులతో కలసి సబ్‌స్టేషన్ ఫైలాన్‌ను ఆవిష్కరించారు. ముందుగా ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి మహాత్మ జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మహాత్మ జ్యోతిరావు పూలే బడుగు, బలహీన వర్గాల అభు ్యన్నతికి ఎనలేని కృషి చేశారన్నారు. అంతే కాకుండా బాల్యవివాహాల నిర్మూలన, కుల వ్యవస్థ నిర్మూలనకు రాజీలేని పోరాటం చేశారన్నారు. అయన జీవితం మనందరికి ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపి పర్వన్‌భాను, జడ్పిటిసి కుర్లి దామోదర్‌రెడ్డి, ఎస్ఈ సురేంద్రబాబు, ఏపిఎస్‌పిడిసిఎల్ ఏడిఈ ఓబుళేసు, ట్రాన్స్‌కో ఏడిఈ శంషుద్దీన్, ఈఈలు రామ్మోహన్, శ్రీనివాసరెడ్డి, ఏడిఈ (కన్‌స్ట్రక్షన్స్) ఉమామహేశ్వర్‌రావు, ఏఈ వెంకట్రామయ్య, ఏఈఈ చంద్రానాయక్, ఆర్డీఓ భాగ్యరేఖ, తహశీల్దార్ రామనాథరెడ్డి, ఎంపీడీఓ వరలక్ష్మి, ఈఓఆర్డీ రాజశేఖర్, ఏఓ ఇలియాజ్ అహమ్మద్, ఆర్ఐ నాగే ంద్ర, వైసిపి మండల కన్వీనర్ రాజునాయుడు, టౌన్ కన్వీనర్ క్రిష్ణారెడ్డి, సర్పంచ్ గోవిందు, మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ శ్రీనివాసరెడ్డి, అగ్రి బోర్డు ఛైర్మెన్ లక్ష్మిరెడ్డి, వైసిపి నాయకులు తుమ్మల షామీర్‌బాష, మలక ఆశ్వర్థరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, భారతి సిమెంట్ రఫీ, చెన్నారెడ్డి, డీలర్ రమేష్, ప్రభాకరనాయుడు, బాబ్జాన్, భైరిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

పూలేకు నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే

02ATP27_02ATP27.qxd 28-11-2023 PM 10:24 Page 1

రాజుల సంపద... నేల పాలు

- చరిత్రకు చెదలు.. మట్టిలో కలసి పోతున్న పురాతన శిల్పకళ సంపద

- కేంద్ర రాష్ట్ర పురావస్తు శాఖల నిర్లక్ష్యం వల్ల కనుమరుగవుతున్న చారిత్రక ఆధారాలు

- కేంద్ర పురావస్తు శాఖ అధికారులు కంబదూరులో పర్యటించి పురాతన విగ్రహాలను సంరక్షించాలని చరిత్రకారులు వేడుకోలు

మట్టిలో కలసి పోతున్న పురాతన రాతి శిల్పాలు

కంబదూరు,నవంబర్ 28,ప్రభాతవార్త: రాజులపాలనకు చరిత్రకఆదారులుగా నిలుస్తున్న శిలా శాశనాలు,పురాతన శిల్ప కళ సంపద కొందరు ఆధికారుల నిర్లక్ష్యం వల్ల కాలగర్భంలో కలసిపోతున్నాయి.పురాతన ఆలయాలకు నిలయంగా పిలువబడే కంబదూరులో అనేక ప్రాచీన శిల్పకళా సంపద నెలపాలవుతుంది. రాష్ట్ర,కేంద్ర పురావస్తు శాఖ ఆధికారుల పర్యవేక్షణ లోపం వల్ల ఎన్నో పురాతన విగ్రహాలు కనుమరుగవుతున్నాయి.కంబదూరు ప్రాంతాన్ని క్రీ.శ.6వ శతాబ్దంలో కళ్యాణి చాళుక్యులు,చోళ రాజులు,విజయనగర రాజులు పరిపాలించి అనేక ఆలయాలు నిర్మించారు.ఇంతటి గణ చరిత్ర కలిగిన ప్రాంతాన్ని కేంద్ర పురివస్తు శాఖ ఆధికారులు గాలికి వదిలెస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు.స్థానిక మల్లేశ్వరి స్వామి ఆలయ సమీపంలో అనేక చారిత్రక ఆధారాలు కంటికి కనిపిస్తూన్నప్పటి పురావస్తు శాఖ ఆధికారులు తూతూ మంత్రంగా పర్యటించి సంరక్షించకుండా వెళ్లున్నారని పలువురు భక్తులు ఆధికారులపై మండిపడుతున్నారు.చరిత్రను కాపాడాల్సిన ఆధికారులే కప్పేసే ప్రయత్నం చేస్తున్నారని పలువురు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పురాతన అక్కమ్మ,జైన దేవాలయం పరిసర ప్రాంతాల్లో అనేక విగ్రహాలు శిలాశాసనాలు,శాల్పాలు,పురావస్తు శాఖ ఆధికారుల అలసత్యం వల్ల కాలగర్భంలో కలసి పోతున్నాయి.పలుమార్లు పురాతన విగ్రహాలను సంరక్షించాలని స్థానిక ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికి వారు నిర్లక్ష్యపు ధోరణితో పని చేస్తున్నారని ప్రజలు తులియజేస్తున్నారు.లక్షలకు లక్షలు జీతాలు తీసుకుంటూ వృత్తిని మరుస్తూ? వచ్చామా వెళ్లామా అనే ధోరణిలో అధికారులు ఉంటున్నారని చరిత్రకారులు ఆగ్రహం వ్యక్తం చేస్తూన్నారు.రాయే కదా వదిలేస్తే గతంలో ఆ శల్పాన్ని చెక్కిన ఆ శిల్పకారి పడిన కష్టం గూర్చి అధికారులు తెలుసుకోవాలని చరిత్రకారులు అభిప్రాయ పడుతున్నారు.ఇప్పటికైన కేంద్ర పురావస్తు శాఖ అధికారులు కంబదూరు ప్రాంతంలో పర్యటించి చారిత్రక సంపదను గుర్తించి సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని భక్తాదులు విన్నవించుకుంటున్నారు.

మృతునికి నివాళులు అర్పించిన జడ్‌పిటీసి,ఎంపిపి

మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం నవంబర్ 28 ప్రభాతవార్త,

మండల కేంద్రంలో హోటల్ బసవరాజు అనారోగ్యంతో మంగళవారం మృతిచెందారు విషయం తెలుసుకొన్న జడ్‌పిటీసి ప్రభావతి,ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి, కన్వీనర్ బసవరాజు,పాలబండ్ల చంద్రశేఖర్,జిన్నా మల్లికార్జున, చెలిమేపల్లి శేఖర్ మృతిచెందిన బసవరాజు పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు మృతుని కుటుంభంకు వైసీపి తరుపున అండగావుంటామని అన్నారు.

ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన జగనన్నతోనే సాధ్యం - ఎంపిపి

బ్రహ్మసముద్రం నవంబర్ 28 ప్రభాతవార్త,

ప్రచారం చేస్తున్న దృశ్యం

మండలంలోని చెలిమేపల్లి సచివాలయంలో వైఏపి నీడ్స్ జగన్ కార్యక్రమం ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షతన సంక్షేమ పథకాల బోర్డును ప్రారంభించిన అనంతరం ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రాకు జగన్ ఎందుకు సీయం కావాలి అంటే ప్రజల ఇబ్బందులు కలుగకుండా వందశాతం మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన జగన్ రాబోయే తరాలకు వారదిగా నిలిచి ప్రజలకు మరింతసేవలు అందించాలంటే మళ్ళీ జగన్‌ను గెలిపించుకోవాలని ప్రజలకు వివరించారు.అనంతరం కన్వీనర్ బసవరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు సంక్షేమఫలాలు అందాలంటే నాయకులు,జన్మభూమి కమిటీని కలవవలసిందని వైసీపి ప్రభుత్వం అర్హులైతే వాలెంటీరు,సచివాలయ సిబ్బంది అర్హులైన వారిని గుర్తించి సంక్షేమ ఫలాలు అందిస్తారని అన్నారు,ఈ కార్యక్రమంలో పంఛాయితీ కార్యదర్శి సత్యమ్మ,కార్యకర్తలు పాలబండ్ల చంద్రశేఖర్,శేఖర్, తదితరులు కార్యకర్తలు,సచివాలయ సిబ్బంది,వాలెంటీర్లు పాల్గొన్నారు.

క్రిమి సంహారక మందు కొట్టిన పంట తిని ఐదు ఎనుములు మృతి...

కణేకల్లు, నవంబర్ 28 ప్రభాతవార్త:

మృతి చెందిన ఎనుములు..

పప్పుశెనగ పంటకు క్రిమిసంహారక మందు పిచికారి చేసిన పైరును ఎనుములు తిని ఐదు ఎనుములు మృతి చెందిన సంఘటన కణేకల్లు మండల పరిధిలోని మాల్యం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు మాల్యం గ్రామానికి చెందిన బీసీ వండ్రక్కకు చెందిన నాలుగు ఎనుములు, దేవరాజుకు చెందిన ఒక్క ఎనుము పంట తిని మృతి చెందాయి. విషయం తెలుసుకున్న బాధితులు తమ కుటుంబ పోషణకు అసరాగా ఉన్న ఎనుములు మృతి చెందాయని మా కుంటుబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారు.

అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి...పిడిఎస్‌యూ విద్యార్థి సంఘం.

కణేకల్లు, నవంబర్ 28 ప్రభాతవార్త:

పదవ తరగతి పరీక్ష ఫీజు ప్రభుత్వం నిర్ధేశించిన ఫీజు కంటే అధికంగా వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక ఎంఈఒ లక్ష్మన్నకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మల్లెల ప్రసాద్ మాట్లాడుతూ విద్యా సంస్థల ప్రవేశించకుండా ప్రభుత్వ కార్యాలయాలకు పరిమితమైన జిల్లా విద్యాశాఖ అధికారుల వలనే నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుధర రూ.125 అయితే కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు యాజమాన్యం రూ.800 నుండి రూ.1000 వరకు వసూలు చేస్తుందని ఆరోపించారు. పదవతరగతి పరీక్ష ఫీజు అధికంగా వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో నిత్యం కరువు కాటకాలకు నిలయంగా ఉన్న ఫీజుల దోపీడి చేయడం బాధాకరమన్నారు. పదవ తరగతి ఫీజు ప్రభుత్వం కేటాయించిన ధరలకే కట్టించుకోవాలని లేని పక్షంలో కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బాబాఫకృద్దీన్, యకోబ్, కార్తీక్, అబ్బోసలేహా, ఆనంద్, ఇలాయాజ్, గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు బాగుపడాలంటే బాబు రావాల్సిందే..... యూనిట్ ఇన్చార్జీ చాంద్‌బాషా.

కణేకల్లు, నవంబర్ 28 ప్రభాతవార్త:

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న తెదేపా నాయకులు.

ప్రజలు బాగుపడాలి అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ చంద్రబాబు అధికారంలోకి రావాలని యూనిట్ ఇన్చార్జి చాంద్బాషా పేర్కొన్నారు. బాబు ష్యూరిటి భవిష్యత్తు గ్యారెంటి అనే కార్యక్రమం మంగళవారం నేసేపేట మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ఆదేశాల మేరకు చాంద్‌బాషా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి శేఖర్, హనుమంతరాయుడు, మల్లికార్జున, సిద్దప్ప, మారుతి, అనిల్, అంపన్న, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

గ్రామశిల(బొడ్డరాయి) పొలిమారెమ్మ దేవత, అడవి సుంకలమ్మదేవత, వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన

రాయదుర్గం రూరల్, నవంబర్ 28 ప్రభాతవార్త:

మండల పరిధిలోని టి.వీరాపురం గ్రామంలో నేడు గ్రామశీల(బొడ్డరాయి), పొలిమారెమ్మ దేవత, అడవి సుంకలమ్మదేవత, వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుధవారం తెల్లవారుజామున 3.30గంటలకు యంత్ర ప్రతిష్టాపన, గ్రామశీల(బొడ్డరాయి), శ్రీ పొలిమారెమ్మ, శ్రీ ఆడవి సుంకలమ్మదేవతలకు యంత్రప్రతిష్టాపన మరియు వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన నిర్వహిస్తున్నారు. అనంతరం ఉదయం 7.30గంటల నుండి ఉదయం 8.30వరకు వివిధ పూజా కార్యక్రమాలు చేపడుతున్నట్లు గ్రామస్థులు తెలిపారు. అనంతరం పూర్ణాహుతి, తీర్థప్రసాదాలు వినియోగించి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని గ్రామ పెద్దలు విజ్ఞప్తి చేశారు.

కులవ్యవస్థ నిర్మూలనకు ఎనలేని కృషిచేసిన మహావ్యక్తి పూలే...

రాయదుర్గం, నవంబర్ 28 ప్రభాతవార్త:

జ్యోతిరావుపూలే చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న తెదేపా నాయకులు...

కుల వ్యవస్థ నిర్మూలనకు అణగారిన వర్గాల ప్రజలకు విద్యను అందించడంలో ఎనలేని కృషిచేసిన మహాత్మా జ్యోతిరావుపూలే మహావ్యక్తి అని తెలుగుదేశం పార్టీ నాయకులు కొనియాడారు. మంగళవారం పూలే వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మహాత్మా జ్యోతిరావుపూలే అణగారిన వర్గాల్లో ముఖ్యంగా మహిళలను ఉన్నత విద్యను అందించడానికి, సమాజంలో మహిళలకు గుర్తింపు పొందడానికి ఆయన కృషిచేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలలో పట్టణ అధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి ఇనాయత్‌బాషా, జిల్లా అధికార ప్రతినిధి పొరాళ్ల పురుషోత్తం, మాజీ కౌన్సిలర్ వై.వెంకటేశులు, ఎస్సీ సెల్ కార్యదర్శి మల్లికార్జున, రఘు, ప్రహ్లాద తమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

పశువైద్యశాలను పరిశీలించిన అనంతపురం వైద్య సిబ్బంది

బెలుగుప్ప, నవంబర్ 28 ప్రభాతవార్త

వైద్యశాలను పరిశీలిస్తున్న అనంతపురం వైద్య సంచాలకులు

మండల కేంద్రంలో పశువైద్య శాలను అనంతపురం జిల్లా పశువైద్య సంచాలకులు జి.వెంకటేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎంపి రంగయ్య గ్రాంట్స్ ద్వారా 30 లక్షలు అందడం వల్ల పనులు పూర్తి అయిందని తెలిపారు. అందులో భాగంగా సహకార సంఘం అధ్యక్షులు శివలింగ మాట్లాడుతూ.. బెలుగుప్ప మండల ప్రజలు పశువైద్య శాలను కట్టించడానికి ఎంపి రంగయ్యను, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రమేష్, ప్రజలు పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు ప్రజలు అండగా నిలవాలి

- ఎంపిపి పెద్దన్న, జడ్పిటిసి మమత త్రిలోక్‌నాథ్‌రెడ్డి

బెలుగుప్ప, నవంబర్ 28 ప్రభాతవార్త

మాట్లాడుతున్న ఎంపిపి పెద్దన్న

రాష్ట్రంలో సంక్షేమ పథకాలు యదావిధిగా కొనసాగించడానికి ప్రజలంతా మరోసారి సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని

డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న వైకాపా నేతలు

జడ్పిటిసి మమత త్రిలోక్‌నాథ్‌రెడ్డి అన్నారు. బెలుగుప్ప మండల పరిధిలోని రామసాగ్రం గ్రామంలో ఏపి జగన్ సీఎం ఎందుకు కావాలంటే.. కార్యక్రమాన్ని సర్పంచు రామకృష్ణమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. గ్రామంలో ప్రజలకు వివిధ పథకాల ద్వారా అందించిన మొత్తం 18 కోట్లు వివరాలు తెలిపే డిస్‌ప్లే బోర్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి పెద్దన్న మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా లబ్ది గురించి ప్రజలకు తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే రాష్ట్రంలో మరల వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావాలన్నారు. వైఎస్ఆర్‌సిపి అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామంలో ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలు అందాయన్నారు. గతంలో ఎక్కడైనా ఒక గ్రామానికి ఇన్ని నిధులు వచ్చాయా అని ప్రశ్నించారు. ప్రతి ఒక్కరూ జగన్‌కు బాసటగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వీర బొమ్మన్న, సహకార అధ్యక్షులు శివలింగప్ప, సర్పంచులు రామిరెడ్డి, రుద్రానంద, మారుతిరెడ్డి, బిసి కార్పోరేషన్ డైరెక్టర్ రామాంజినేయులు తిమ్మప్ప, రమేష్, తిప్పేస్వామి, గోవిందరెడ్డి, నాగిరెడ్డి, ఈఓఆర్డి మాధవరెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి పెద్దపీట

హిందూపురం, నవంబర్ 28 ప్రభాతవార్త

మాట్లాడుతున్న మధుమతి

వైసిపి ఏర్పడిన గత నాలుగేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశారని వైసిపి నాయకురాలు మధుమతి అన్నారు. మంగళవారం చౌళూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ఏపికి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధుమతి మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల గుండెల్లో సంక్షేమ సారథిగా ముద్ర వేసుకున్నారని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్రలో భాగంగా ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేర్చారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలకృష్ణ మహిళలకు క్షమాపణ చెప్పాలి

హిందూపురం టౌన్, నవంబర్ 28 ప్రభాతవార్త

ర్యాలీ నిర్వహిస్తున్న దీపిక, వైసిపి నాయకులు

హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మహిళలకు క్షమాపణ చెప్పాలని హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపిక డిమాండ్ చేశారు. బాలకృష్ణ మహిళలతో అనుచిత ప్రవర్తనను నిర్వహిస్తూ పట్టణంలో మంగళవారం దీపిక ఆధ్వర్యంలో మహిళల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఆర్‌అండ్‌బి బంగా అతిథి గృహం నుండి అంబేద్కర్ కూడలివరకు ఈర్యాలీ కొనసాగింది. అంబేద్కర్‌సర్కిల్‌లో ఎమ్మెల్యే బాలకృష్ణ పోస్టర్లను దగ్ధం చేస్తూ బాలయ్య గోబ్యాక్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా దీపిక మాట్లాడుతూ తోటి నటిపై అసభ్యకర చేష్టలు చేయడం వేధించడం లైంగిక వేధింపులకు పాల్పడడంలాంటివి చేస్తున్న ఎమ్మెల్యే బాలకృష్ణ మనకు అవసరమా అంటూ ప్రశ్నించారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతిగా చట్టసభల్లోనే 50 శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తే మహిళలను చిన్నచూపుచూడడం బాలకృష్ణ టిడిపిపార్టీకేచెల్లిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, పట్టణ కన్వీనర్లు సిఎం సాదిక్, నరేష్, మండల కన్వీనర్ రాము, కౌన్సిలర్లు శివకుమార్, ఆసిఫ్, నాగేంద్రబాబు, మల్లికార్జున, కాణిపాకం ఆలయ డైరెక్టర్ రవీంద్రుడు, బెస్త కార్పోరేషన్ డైరెక్టర్ లక్ష్మినారాయణ, మహిళా విభాగం అధ్యక్షురాలు నాగమణి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావుపూలే వర్ధంతి

హిందూపురం టౌన్, నవంబర్ 28 ప్రభాతవార్త

జ్యోతిరావుపూలే చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దీపిక, వైసిపి నాయకులు

మహాత్మా జ్యోతిరావుపూలే వర్ధంతి సందర్భంగా వైసిపి పార్టీ కార్యాలయంలో మంగళవారం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీప్కి జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి వారి విద్యాభివృద్ధి కోసం కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త మానవతావాది మహాత్మాజ్యోతిరావుపూలే అని ఆమె కొనియాడారు. ఈకార్య క్రమంలో వైసిపి పట్టణ బిబ్లాక్ కన్వీనర్ నరేష్, రూరల్‌మండలకన్వీనర్ రాము,మున్సిపల్‌కౌన్సిలర్లు శివపార్వతి, నాగరాజు, నాగేంద్రబాబు, మల్లికార్జున, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవరత్నాలు కాదు నవ మోసాల ప్రభుత్వాన్ని గద్దె దించుదాం

శెట్టూరు, నవంబర్ 28 ప్రభాతవార్త

బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న టిడిపి నేతలు

మండల పరిధిలోని చెర్లోపల్లి గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని స్థానిక నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయచౌదరి సీనియర్ నాయకులు చౌళం మల్లికార్జున, ఆర్జి శివశంకర్, యువ నాయకులు డాక్టర్ ఉన్నం మారుతి చౌదరి పాల్గొన్నారు. వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్లు పూర్తయినా నవరత్నాలు అంటూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ ఆలోచించి తెలుగుదేశం పార్టీ గెలుపుకోసం చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి అవడం కోసం పాటు పడాలని కోరారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ కార్యరకమంలో మండల టీడీపీ నాయకులు, చెర్లోపల్లి గ్రామ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రతి హామీకి కట్టుబడి ఉంటాం..

- ప్రతి పథకం అమలు చేసి తీరుతాం ఉన్నం వరలక్ష్మి

కుందుర్పి, నవంబర్ 28 ప్రభాతవార్త

కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఉన్నం వరలక్ష్మి

మండలంలోని వడ్డేపాళ్యం గ్రామంలో 2వ రోజు తెలుగుదేశం పార్టీ ప్రకటించిన భవిష్యత్తు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే భాగంగా తెలుగు మహిళలు ఉన్నం లక్ష్మిదేవి, ఉన్నం వరలక్ష్మి, ఉన్నం వాణి పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నారా చంద్రబాబునాయుడు మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ మహిళలు ప్రతి ఇంటికీ చీర, గాజులు, పసుపు కుంకుమలను ప్రతి ఇంటికీ పంపిణీ చేశారు. అనంతరం అందరితో మమేకమవుతూ ప్రతి ఇంటికీ వెళ్లి సూపర్‌సిక్స్ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సతీమణికి ఘనసన్మానం

ఎమ్మెల్యే సతీమణిని సన్మానిస్తున్న దృశ్యం

లేపాక్షి, నవంబర్ 28 ప్రభాతవార్త

మండలంలోని సిరివారం ఉన్నత పాఠశాలలో గోపిదేవరపల్లికి చెందిన టిడిపి నాయకులు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధరను ఘనంగా సన్మానించారు. ఇటీవల ఎమ్మెల్యే బాలకృష్ణ గోపిదేవరపల్లిలో వెలసిన గ్రామదేవత తులశంబ అమ్మవారి ఊరేగింపుకు అవసరమైన రథం అందచేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం సిరివారం పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే సతీమణి వసుంధర్‌దేవిని గోపిదేవరపల్లికి చెందిన టిడిపి నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జయప్ప, శనివారం కిష్టప్ప, వెంకటప్ప, గోపిదేవరపల్లి గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాల సూచిక బోర్డు ఆవిష్కరణ

లేపాక్షి, నవంబర్ 28 ప్రభాతవార్త

సచివాలయంలో డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న మండల కన్వీనర్

మండలంలోని కల్లూరు గ్రామ సచివాలయంలో వైకాపా మండల కన్వీనర్ నారాయణస్వామి ఆధ్వర్యంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల సూచికబోర్డును మంగళవారం ఆవిష్కరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎంత మేర అమలుచేశారో ఈ సూచిక బోర్డులో ప్రదర్శించారు. ఈ సందర్భంగా కన్వీనర్ నారాయణస్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతోందన్నారు. ఈసందర్భంగా సచివాలయంపరిధిలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ఎవరెవరికి లబ్ది చేకూరిందో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి బాణాల శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపిపి లీలావతి, సర్పంచు వసుంధర ప్రభాకర్, లేపాక్షి సర్పంచు ఆదినారాయణ, సచివాలయం కన్వీనర్ నాయనపల్లి తిప్పన్న, జెసిఎస్ మండల కన్వీనర్ శ్యాంప్రసాద్‌రెడ్డి, అగ్రిబోర్డు చైర్మన్ ప్రభాకర్‌గౌడ్, ఎంపిటిసి జెకె ప్రభాకర్, తదితర సచివాలయం సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకున్న ఐటిఐ అభ్యర్థులు సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయించుకోండి

లేపాక్షి, నవంబర్ 28 ప్రభాతవార్త

ఏపిఎస్ఆర్టీసి సంస్థలో ఇటీవల పూర్తి చేసిన అభ్యర్థులు అప్రెంటిస్ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు సర్టిఫికెట్లను వెరిఫికేషన్ కోసం హాజరు కావాలని ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 1 నుండి 15వతేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారు మాత్రమే అర్హులన్నారు. డిసెంబర్ 4వతేదీన కర్నూల్ ఏపిఎస్ఆర్టీసి కార్యాలయంలో డీజిల్ మెకానిక్, మోటర్ మెకానిక్, ఎలక్ట్రీషియన్, వెల్డర్లు, పెయింటర్లు తమ ఒరిజనల్ సర్టిఫికెట్లతో వెరిఫికేషన్ కోసం హాజరు కావాలన్నారు. అభ్యర్థులు ఎస్ఎస్‌సి మార్కుల జాబితా ఐటిఐ సర్టిఫికెట్ ఎన్‌సివిటిలతో పాటు ఎస్‌సి, ఎస్‌టి, బిసి అభ్యర్థులు కులధృవీకరణపత్రాలను తమ వెంట తీసుకరావాలన్నారు. అదేవిధంగా వికలాంగులు మాజీ సైనిక్ ఉద్యోగుల పిల్లలు కూడా ధృవీకరణపత్రాలను తీసుకరావాల్సి వుంటుందన్నారు. అదేవిధంగా ఎస్‌సిసి స్పోర్ట్స్ సర్టిఫికెట్లను, పాన్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, బ్యాంకు అకౌంట్ పుస్తకం, నాలుగు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ జిరాక్స్‌లతో పాటు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఫీజు 118 రూపాయలు వెంట తీసుకుని రావాల్సి వుంటుందని ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

యువగళం పాదయాత్రలో బికె.పార్థసారథి

పెనుకొండ, నవంబర్ 28 ప్రభాతవార్త



నారా లోకేష్‌తో బికె.పార్థసారథి

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో శ్రీ సత్యసాయిజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బికె.పార్థసారది పాల్గొన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజోలులో పున:ప్రారంభమైన యువగళం పాదయాత్ర తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా బికె పార్థసారథి యువగళం పాదయాత్రలో పాల్గొన్నారు. సత్యసాయిజిల్లా తెలుగుదేశం పార్టీ విషయాలు లోకేష్‌తో చరిచ్చించినట్లు సమాచ

డిసెంబర్ ఆఖర్ లోపు డిఎల్, ఆర్‌సిలు ఇళ్ళకు పంపిస్తాం

రవాణాశాఖ ఉప కమీషనర్ వీర్రాజు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 28 ప్రభాతవార్త

ఈ ఎడాది డిసెంబర్ ఆఖర్ లోపు డ్రైవింగ్ లైసెన్స్‌లు,ఆర్‌సి కార్డులను పోస్టు ద్వారా దరఖాస్తు దారుల ఇళ్ళకు పంపిస్తామని రవాణాశాఖ ఉప కమీషనర్ వీర్రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా దాదాపు ఎడాదిన్నర నుండి ఆగస్టు 31 వరకు దాదాపు 35 వేలు డ్రైవింగ్ లైసెన్స్ కార్డులు, 55 వేలు ఆర్‌సి కార్డులు ప్రింటింగ్ కాకుండా పెండింగ్‌లో ఉన్నాయని, ఆ కార్డులు ప్రింటింగ్ చేయడానికి ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చిందని, ప్రస్తుతం కార్డులను ప్రింటింగ్ చేస్తున్నామని తెలిపారు. వచే నెల (డిసెంబర్) ఆఖర్ లోపు డిఎల్, ఆర్‌సి కార్డులను దరఖాస్తు దారుల ఇళ్లకు పోస్టు ద్వారా పంపిస్తామని, ఈ విషయంలో దరఖాస్తు దారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కార్డుల కోసం ఆఫీసు వస్తే నేరుగా ఎవ్వరికి ఇవ్వమని, కేవలం పోస్టు ద్వారా మాత్రమే పంపిస్తామన్నారు. అంతే కాకుండా రవాణా శాఖకు చెల్లించాల్సిన వివిధ రకాల చలానాలు, ఫీజులను వెంటనే చెల్లించా లని ప్రజలను కోరారు. అలాగే ప్రయాణం చేసేటప్పుడు చాలా మంది ఎలాంటి జాగ్రత్తలు పాటించకుండా నిర్లక్ష్యం చేయడం వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, కొందరు ప్రాణాలు కూడా కోల్పోతున్నారన్నారు. ప్రతి ఒక్కరికి ప్రాణం చాలా విలువైందన్నారు. అందువలన ప్రజలు ప్రయాణం చేసేటప్పుడు ఖచ్చితంగా హెల్మెంట్, సీటు బెల్టు ధరించాలని, ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదన్నారు. అలాగే ఎక్కడైనా రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు చూసిన వారు గాయపడిన వారిని ఒక గంట లోపు సమీప ఆసుపత్రిలో చేర్పిస్తే ఒక నిండు ప్రాణాన్ని కాపాడినవారు అవుతారని, అలాంటి వారికి కేంద్ర ప్రభుత్వం గుడ్ సమారిటీ చట్టం కింద రూ.5 వేలు నగదు చెల్లిస్తుందన్నారు. ఈ విషయంలో ఆసుపత్రికి తీసుకెళ్ళిన వారికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని స్పష్టంగా తెలియజేశారు.

ఉప కమిషనర్ వీర్రాజు

ఎలాంటి తప్పు చేయకుండానే హెచ్ఎం నన్ను కొట్టాడు

- నాతో పెన్‌డ్రైవ్ లేదు, ఎలాంటి సినిమా కూడా చూడలేదు - ఐఎఫ్‌పి ఫ్యానల్‌ను బాల్‌తో కొట్టలేదు
- నేను తప్పు చేయలేదని చెప్పినా హెచ్ఎం చితికిబాదాడు - విచారణలో డీవైఈవోకు చెప్పిన బాధిత విద్యార్థి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 28 ప్రభాతవార్త

అనంతపురంలోని మొదటి రోడ్డులో ఉన్న శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ ఉన్నత బాలుర పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న మహమ్మద్ అలీ అనే విద్యార్థి ఎలాంటి తప్పు చేయకుండానే హెచ్ఎం వెంకటేష్ చితికిబాదారు. ఈ ఘటనపై డీఈవో ఆదేశాల మేరకు అనంతపురం డీవైఈవో శ్రీనివాసు రావు మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు విచారణ చేశారు. గత శుక్రవారం 8వ తరగతికి మధ్యాహ్నం మొదటి పీరియడ్ టీచర్ ట్రైనింగ్‌కు వెళ్ళారు. అప్పుడు లీజర్ పీరియడ్ కావడంతో కొంత మంది విద్యార్థులు బాల్ ఆట ఆడుతూ ఐఎఫ్‌పి ఫ్యానల్‌కు కొట్టడం జరిగింది. అయితే ఆ విద్యార్థులు నాపై హెచ్ఎంకి చెప్పడం జరిగింది. ఐఎఫ్‌పి ఫ్యానల్‌లో ఇండియా మ్యాప్ పెట్టడంతో బ్యాక్ గ్రౌండ్ సౌండ్ రావడంతో తాను అది చూడటానికి ఐఎఫ్‌పి ఫ్యానల్ దగ్గరకు వెళ్ళానని, ఐఎఫ్‌పి ఫ్యానల్‌లో తాను ఎలాంటి పెన్‌డ్రైవ్ పెట్టి సినిమా చూడలేదని, కానీ పక్క తరగతి గదిలోని ఒక విద్యార్థి నేను బాల్‌తో ఐఎఫ్‌పి ఫ్యానల్‌ను కొట్టానని, అందులో సినిమా పెట్టానని నాపై హెచ్ఎంకు అపద్దం చెప్పారని బాధిత విద్యార్థి విచారణలో డీవైఈవోకు చెప్పడం జరిగింది. ఆ మరుసటి రోజు శనివారం ఉదయం హెచ్ఎం తనతోపాటు తనపై హెచ్ఎంకు అపద్దాలు చెప్పిన విద్యార్థిని కూడా స్టాఫ్ రూమ్‌కు పిలిపించారు. పక్క తరగతి విద్యార్థి నువ్వే ఐఎఫ్‌పి ఫ్యానల్‌ను బాల్‌తో కొట్టావని, పెన్‌డ్రైవ్ పెట్టి సినిమా చూస్తున్నావని, అలా ఎందుకు చేశావని చితికిబాదడం జరిగింది. ఆ విద్యార్థి మాత్రం తాను ఎలాంటి తప్పు చేయలేదని చెబుతున్నప్పటికీ ఎమాత్రం పట్టించుకోకుండా పచ్చి బర్రతో వాతలు పడేలా కొట్టారు. ఆ తరువాత హెచ్ ఎం మా అవ్వకు ఫోన్ చేసి మీ పిల్లోడు అల్లరి చేస్తున్నారని చెప్పారన్నారు. ఆ తర్వాత కొంత సేపటికి హెచ్ఎం కొట్టిన దెబ్బలకు నొప్పి ఎక్కువ కావడ ంతో నేను ఇంటర్వెల్‌లో ఇంటికి వెళ్ళానని, అప్పుడు మా అవ్వ నన్ను చూసి తెలిసిన వాళ్ల ద్వారా హెచ్ఎంకు ఫోన్ చేసి మా పిల్లోన్ని ఎందుకు కొట్టారని అడిగారని తెలిపారు. నేను ఇంటికి వెళ్ళిన తరువాత దెబ్బలకు జ్వరం వచ్చిం దని, అప్పుడు ఆసుపత్రికి వెళ్ళి ఇన్‌జెక్షన్ వేయిం చుకొని ఇంట్లో పడుకున్నానని తెలిపారు. అప్పుడు మా అమ్మనాన్న స్కూల్‌కు వచ్చి హెచ్ఎంని గట్టిగా అడిగారని బాధిత విద్యార్థి విచారణలో డీవైఈవోకు తెలిపారు. అలాగే హెచ్ఎంతో పాటు ఘటన జరిగిన రోజు విధులకు హాజరైన టీచర్లకు డీవైఈవో క్వశ్చన్ ఆర్ ఇచ్చి సమాధానాలు రాయించుకున్నారు. అలాగే బాధిత విద్యార్థి కూడా నేను తప్పుచేయకపోయినప్పటికీ హెచ్ఎం నన్ను కొట్టారని రాత పూర్వకంగా రాసిచ్చారు. అలాగే 8వ తరగతి గదిలోని విద్యార్థులందరినీ విచారించగా....బాధిత విద్యార్థి బాల్‌తో ఐఎఫ్‌పి ఫ్యానల్‌ను కొట్టలేదని, తన వద్ద పెన్‌డ్రైవ్ కూడా లేదని, ఎలాంటి సినిమా కూడా పెట్టలేదని, ఐఎఫ్‌పి ఫ్యానల్‌లో ఇండియా మ్యాప్ పెట్టినప్పుడు బ్యాక్ గ్రౌండ్‌లో మ్యుజిక్ మాత్రమే వచ్చిందని డీవైఈవోకు రాసిచ్చారు. ఎలాంటి తప్పుచేయని 8వ తరగతి విద్యార్థిని హెచ్ఎం కొట్టడంతో బాధిత విద్యార్థి తల్లిదండ్రులు త్రీ టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు అయింది. ఈ ఘటనపై పూర్తిగా విచారణ చేశామని, నివేదిక తయారు చేసి డీఈవోకు అందజేస్తామని డీవైఈవో తెలిపారు. అయితే ఆ హెచ్ఎం మాత్రం మొదటి నుంచి వివాదస్పదమేనని, ఇప్పటి వరకు చాలా మంది విద్యార్థులను కొట్టిన ఘటనలు చాలా ఉన్నాయని పలువురు టీచర్లు ఆరోపిస్తున్నారు. అయితే ఆ హెచ్ఎంపై ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది వేచి చూడాల్సిందే.

బాధిత విద్యార్థిని విచారిస్తున్న డీవైఈవో శ్రీనివాసరావు

హెచ్ఎం వెంకటేష్‌ను విచారిస్తున్న డీవైఈవో

స్త్రీల విద్యాభ్యాసానికి పాఠశాలను నెలకొల్పిన మహోన్నతుడు జ్యోతీరావుపూలే

- ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, మాజీ చైర్మెన్ పామిడి వీరాంజనేయులు

పామిడి, నవంబర్ 28 ప్రభాతవార్త

స్త్రీలకు విద్యనందించాలన్న లక్ష్యంతో పాఠశాలలను నెలకొల్పిన మహోన్నతుడు మహాత్మజ్యోతీరావుపూలే అని ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, మాజీ చైర్మన్ వైసీపీ జిల్లా నేత పామిడి వీరాంజనేయులు కొనియాడారు. సంఘసంస్కర్త, బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతి రావు పూలే 133 వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా లిఖిత, పామిడి వీరాంజనేయులు మాట్లాడుతూ ఆధునిక భారతా వనిలో అణగారిన కులాల అభివృద్ధి కోసం వారికి విద్యనందించాలన్న సత్‌సంకల్పంతో జీవితాంతం పోరుసల్పాడని తెలిపారు. స్త్రీలకు విద్యాభ్యాసం చేయించటానికి తన బార్య సావిత్రిబాయికి విద్యనందించి, పాఠశాలలను నెలకొల్పిన మహాత్మ జ్యోతీరావుపూలే ఆమె ద్వార అందరికీ విద్యాబోధన చేయించటం జరిగిందన్నారు. ఒక జాతి మరొక జాతిపై పెత్తనం కొనసాగి స్తున్నంత కాలం ఈసమాజం బాగుపడదని ఉద్బో దించాడని తెలియజేశారు. బ్రిటీష్ పాలకుల వద్ద రిజర్వేషన్లకై పోరాటం చేశాడని ఈక్రమంలో పూలే ఆలోచనా విధానంతో కొల్హాపూర్ సంస్థానాదీశుడు చత్రపతి సాహూ జీ మహారాజ్ ఏకీభవించి 1902 లో అట్టడుగు వర్గాలకు రిజర్వేష న్లను ప్రవేశపెట్టి ఉద్యోగ అవకాశా లను కల్పించడం జరిగిందన్నా రు. అట్టడుగు వర్గాల అభ్యు న్నతికి పాటువడుతూ స్త్రీలకు విద్యాబోధనకు పాఠశాల లను స్థాపించిన పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల ని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాయల మహేష్, ఎంపీటీసీ సభ్యులు మజ్జిగ రాజశేఖర్, బిఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటయ్య, వైసీపీ 1వ వార్డు ఇన్‌చార్జ్ మునగల రంగనాయులు, బిసి సంక్షేమసంఘం నాయకులు ఓబులేసు, దళిత, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పూలే చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న లిఖిత, పామిడి వీరాంజనేయులు.

సీఎం జగన్‌తోనే విద్యార్థులకు ఉన్నత భవితవ్యం

- నగరంలో కదం తొక్కిన విద్యార్థులు - విద్యార్థి విభాగం ఇన్‌చార్జ్ మద్దిరెడ్డి నరేందర్‌రెడ్డి

అనంతపురం సిటీ, నవంబర్ 28 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే విద్యార్థులకు ఉన్నత భవితవ్యమని ఉమ్మడి అనంతపురం జిల్లాల వైఎస్ఆర్ విద్యార్థి విభాగం ఇన్‌చార్జ్ మద్దిరెడ్డి నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. వైఎస్ఆర్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నగరంలోని ఆర్ట్స్ కళాశాల వద్ద ప్రాంగణంలోని వైఎస్ఆర్ విగ్రహం వరకు విద్యార్థులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమం లో వైఎస్ఆర్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి చైతన్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి, జిల్లా అధ్యక్షులు సుధీర్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థుల ప్రగతి సీఎం జగన్‌తోనే సాధ్యమని, విద్యార్థుల సాధికారత కావాలన్నా ఉద్యోగాలు రావాలన్నా సామాజిక విప్లవం రావాలన్నా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరో మారు చేసుకుందామని పిలుపునిచ్చారు. దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యా వ్యవస్థ బల్పోఏతం కోసం ముఖ్యమంత్రి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నార న్నారు. నాడు నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధి, అమ్మఒడి, విద్యా దీవె న, వసతి దీవెన, గోరు ముద్ద వంటి ఎన్నో పథకాలను విద్యా ర్థుల కోసం అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రికి మాత్రమే దక్కు తుందన్నా రు. గతంలో ఎన్నడూ లేని విధంగా లక్షలాది ఉద్యో గాలను నాలుగున్నర సంవత్సరా ల్లో అందించిన ఏకైక ముఖ్యమ ంత్రి అన్నారు. విద్యార్థుల ఉన్న త భవిష్యత్తు కోసం మరోమారు సీఎంకు అండగా నిలుద్దామన్నారు. కార్యక్రమంలో విద్యార్థి విభాగం నేతలు శ్రీకాంత్‌రెడ్డి, షేక్షావలి, కేశవరెడ్డి, వంశీయాదవ్, కిరణ్, మనోజ్, కాశీం, బాబాసలాం, అనీల్, మన్‌ప్రీత్‌రెడ్డి, తేజ తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థి విభాగం నేతలు

ఈద్గా మసీదు కాంప్లెక్స్ కూల్చివేతపై నిరసన

అనంతపురం, నవంబరు 28, ప్రభాతవార్త ప్రతినిధి

ఈద్గా మసీదు కాంప్లెక్స్ కూల్చడంపై మైనార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఈద్గా మసీదు దగ్గర పెత్తఎత్తున అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డిపై ధ్వజమెత్తిన మైనార్టీ నాయకులు కూల్చివేతపై నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ ఈద్గా మసీదుకు సంబంధించి 44 షాపులు ఉన్నా యని, సుమారు 200 కుటుంబాలు ప్రత్యక్షంగాను, పరోక్ష్యంగాను ఉపాధి పొందుతున్నాయని అన్నారు. మసీదు నుంచి వచ్చే ఆదాయం నుంచి మదరస, మూడు మసీదుల పోషణ, ఈద్గా శ్మశానవాటిక పోషణ కూడా దీనిపైనే ఆధా రపడి ఉందన్నారు. నేషనల్ హైవే రోడ్డు వెడల్పు విస్తరణ టవర్‌క్లాక్ నుంచి నగరంలో ఎక్కడ కూడా రోడ్డు విస్తరణ కచ్చితంగా జరగలేదన్నారు. అందులో భాగంగానే పెద్ద షాపులు ఉన్న వారికి మినహా యింపు ఇచ్చి రోడ్డు విస్తరణ పనులు జరిగాయన్నారు. ఈద్గా మసీదుకు వక్ఫ్‌బోర్డు సంబంధించిన ఆస్తిని కాపాడేందుకు దానికి ఇస్తున్న నష్టపరి హారాన్ని ముందర ఉన్న ప్రయివేటు ల్యాండ్‌కు అదే నష్టపరిహారం ఇచ్చి రోడ్డు విస్తరణ పనులు జరుపుకోవాలని మైనార్టీ నాయకుల సమక్షంలో మైనార్టీ వెల్ఫేర్ డిపార్టుమె ంటు ప్రిన్సిపల్ సెక్రటరీ ఇంతియాజ్, వర్కు బోర్డ చైర్మన్ అబ్దుల్ ఖాదీర్‌కు మైనార్టీ నాయకులు అందరూ కలిసి వినపత్రం అందజే శారు. ఒక్కసారి ప్రజాప్రతి నిదులు, రాజకీయ నాయకులు, మైనార్టీ నాయకులు అందరూ ఆలోసించి ఈద్గా కాంప్లెక్‌లను కాపాడాలని ప్రజాసం ఘాల నాయకులు, మైనార్టీ సంఘాల నాయకులు, ప్రతిపక్షనాయకులు కోరారు.

కాంప్లెక్స్‌ల కూల్చివేతలపై నిరసన వ్యక్తం చేస్తున్న మైనార్టీ నాయకులు

వినతిపత్రం సమర్పిస్తున్న మైనార్టీ నాయకులు

వైసీపీ జిల్లా కార్యాలయంలో జ్యోతిరావుపూలేకు ఘనంగా నివాళులు

అనంతపురం సిటీ, నవంబర్ 28 ప్రభాతవార్త

వైఎస్ఆర్ సిపి జిల్లా కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలేకు ఘనన ఇవాలులు అర్పించారు. జ్యోతిరావుపూలే వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా వైకాపా కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులు అర్పించే కార్యక్ర మాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే సేవలను స్మరించుకున్నారు. అదే విధంగా జిల్లా పరిషత్ ప్రాంగణం లోని జ్యోతిరావు పూలే విగ్రహా నికి సైతం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్ర మంలో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, నగర మేయర్ వసీం, ఏడిసిసి బ్యాం కు చైర్మన్ లిఖిత, ఆర్టిసి జోనల్ చైర్మన్ మాల్యవతం మంజుళ, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, రాష్ట్ర ఉర్దు అకాడమి చైర్మన్ నదీమ్ అహ్మద్, రాష్ట్ర రజకాభివృద్ధి చైర్మన్ మీ సాల రంగన్న, జిల్లా వక్ఫ్ బో ర్డు చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్, అనుబంధ సంఘాల అధ్యక్షులు సైఫుల్లా బేగ్, ఉమ్మడి మధన్ మోహన్‌రెడ్డి, కొర్రపాడు హుస్సేన్‌పీరా, శ్రీదేవి, నగరాధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి, నాయకులు గౌస్‌బేగ్, పెన్నోబిలేసు, ధనుంజయ, ఆల మూరు శ్రీనివాసరెడ్డి, రామచంద్ర, బంగి సుదర్శన్, అనిల్‌కుమార్‌గౌడ్, మహిళ నేతలు కృష్ణవేణి, రాధయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే అనంత

కరువు కోరల్లో అనంత గ్రామాలు

- అన్నమో రామచంద్ర అంటూ పిల్ల పాపలతో వలస బాట - మొలకలపెంట గ్రామంలో సిపిఐ బృందం పర్యటన
- తాళాలతో దర్శనమిచ్చిన ఇల్లు బోసిపోయిన వీధులు - రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్

అనంతపురం, నవంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లాలో పలు గ్రామాలు కరువుతో కటకటలాడుతూ గొడ్డు, గోదా, ఇల్లు, వదిలి పిల్లాపాపలతో ఇతర రాష్ట్రాలకు వలస వెళ్తుంటే రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తా ఉంది అని సిపిఐ నేత జగదీష్ మండి పడ్డారు. మంగళవారం సిపిఐ మండల పార్టీ జిల్లా రైతు సంఘం ఆధ్వర్యంలో మొలక లపెంట గ్రామాన్ని సందర్శించారు. తాళాలు వేసిన ఇల్లు, గొర్రె పిల్లలు, చిన్నపిల్లల కోసం కనిపెట్టుకున్న వృద్ధులు, జనాలు లేక బోసిపోయిన వీధులు తప్ప అక్కడ ఏమి కనిపించలేదని అన్నారు. ఈ రోజు పంటలు ఎండిపోయి అన్నమో రామచంద్ర అని అనేక గ్రామాలలో రైతులు వలసలు పోతా ఉంటే ప్రభుత్వం గుడ్లప్పగించి చూస్తోందా అని ప్రశ్నించారు. ఈ బృందంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీస్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గోవిందు, నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, మండల కార్యదర్శి రాముురాయల్, పట్టణ కార్యదర్శి గోపి, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి కుళ్లాయప్ప, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు దేవేంద్ర తదితరులు ఉన్నారు. ఈసందర్భంగా జగదీష్ మాట్లాడుతూ.. గుంతకల్లు మండలంలోని మొలకల పెంట గ్రామంలోని 180 కుటుంబాలు తెలంగాణ, ఇతర రాష్ట్రాలకు వలసలు పోయి గృహాలకు తాళాలు వేసి చిన్న పిల్లల్ని, పవువులను, చూసుకోవడానికి ఒక ముసలివారిని కాపలాగా పెట్టి తక్కిన కుటుంబ సభ్యులంతా వసల పోవడం జరిగిందన్నారు. వేసవిలో తాగునీటిఎద్దడి రాకుండా మంచి నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని రైతులకు కరెంటు కోతలు లేకుండా సరఫరాచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొనారు.

పర్యటిస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్ తదితరులు

సంక్షేమం....అభివృద్ధి...వైఎస్సాఆర్‌సిపితోనే సాధ్యం....

పేదల జీవితాల్లో మరిన్ని వెలుగులు నిండాలంటే సిఎంగా జగనన్నే కొనసాగాలి.
వై ఏపి నీడ్స్ జగన్‌లో వైఎస్ఆర్‌సిపి జెసిఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివాసరెడ్డి, నాయకులు.

అనంతపురం, నవంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి రెండు వైఎస్సాఆర్‌సిపితోనే సాధ్యమని జెసిఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీని వాసరెడ్డి, నాయకులు పేర్కొన్నారు. మంగళవారం అనంత రూరల్ మండలం రుద్రంపేట సచివాలయం1లో వై ఏపి నీడ్స్ జగన్ అనే కార్యక్రమం నాయకులు నిర్వహించి వైఎస్సాఆర్‌సిపి జెండాను ఎగరవేశారు.అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రం లో పేదల జీవితాల్లో మరిన్ని వెలుగులు నిండాలంటే మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిన ఆవ శ్యకత ఎంతైనా ఉందన్నారు.రాష్ట్రంలో సచివా లయ వ్యవస్థ ఏర్పాటు ద్వారా4 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసి జగన్ మోహ న్‌రెడ్డి యువతకు అండగా నిలిచారన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హమీల్లో 99 శాతం అమలు చేసి తన విశ్వసనీయత ఏమిటో జగన్‌మోహన్‌రెడ్డి చూపారన్నారు. కుల, మత,పార్టీలు చూడకుండా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకా లు అందించిన ఘనత తమ ప్రభుత్వానిదేన్నారు. గతంలో టిడిపి పాలనలో చంద్రబాబు నాయుడు చేసిన మోసాలు మాత్రమే మనకు సాక్ష్యంగా నిలుస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపి డిఓ వై.పుల్లయ్య,కార్యదర్శి హిదయతుల్లా, జెసిఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివాసరెడ్డి,నగర అధ్యక్షురాలు కృష్ణవేణీ, ఎంపి టిసిలు మహబూబ్‌బీ సాధిక్, నారాయణమ్మ,కన్వీనర్ హుసేన్, నాయకులుచంద్రశేఖర్‌రెడ్డి, కుళ్ళాయ ప్ప, ఆదినారాయణ నాయ క్, పురుషోత్తం, నవీన్,విజయ కుమార్, నారాయణ రెడ్డి, రామ్మూర్తి, పరం దమా, పద్మావతి ,వడ్డేసుధా కర్, సాయిప్రవల్లిక, అంజి,వెంకట రాము డు, అక్కులప్ప,అక్కమ్మ,లక్ష్మి, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఏపికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహిస్తున్న నాయకులు

నేటి నిరసన కార్యక్రమం విజయవంతం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 28 ప్రభాతవార్త

చిన్నచిన్న విషయాలకి ఉపాధ్యాయులను మానసికంగా వేదించడానికి, మెడపై కత్తి పెట్టి వేదనకు గురి చేయడాన్ని నిరసిస్తూ ఫోర్టో, ఆపస్‌లు సంయుక్తంగా నేడు చేపట్టిన రిబ్బనులతో విధులకు హాజరు కార్యక్రమం విజయవం తమై ందని ఫోర్టో చైర్మన్ కరణం హరికృష్ణ తెలిపారు. ఉపాధ్యాయులపై కక్షపూరిత ధోరణి వీడెంతవరకు పోరాటం ఆగదని వెల్లడించారు. పలు జిల్లాల్లో ఉపాధ్యాయులకు ఇచ్చిన చార్జ్ మేమోలను ఉపసంహరించ ఽకోవాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 1.2 తేదీలలో జరుగు నిరసన కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఉపాధ్యాయులను కోరారు.

నిరసన తెలుపుతున్న టీచర్లు

మహాత్మ జ్యోతిరావ్ పూలే 133వ వర్ధంతి జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన నివాళులు

అనంతపురం క్లాక్‌టవర్, నవంబర్ 28,ప్రభాతవార్త: జిల్లా అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాపరెడ్డి అదేశాల మేరకు స్థానిక జడ్పి ప్రాంగణం నందు మహాత్మజ్యోతి రావ్ పూలే 133వ వర్ధంతిని జ్యోతిరావు పూలే విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో పూల హారం వేసి ఘన నివాళులర్పిం చడం జరిగినది.జిల్లా ఉపాధ్యక్షు లు కాపు గాజుల వాసు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే బడుగు బలహీల వర్గాల ఆశాజ్యోతి సమాజిక అసమానతలు పై పోరాటం చేసి బడుగు బలహీన వర్గాలకు విద్యాబి వృద్ధికి కృషి చేసిన గోప్ప మహనీయుడు, త్యాగశీలి జ్యోతిరావు పూలే ఆశయాలను కోనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ జలోపేతం జేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అబ్బాస్ రెహ్మన్,కడియాల ఫకృద్ధిన్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎండి ఇమామ్,జిల్లా నాయకులు మీనుగ మురళి, అనంతపురం పట్టణ అధ్యక్షులు శార్మాస్ వలి తదితర నాయకులు,కార్యకర్తలు పూలే జ్యోతిరావ్ పూలే గారికి నివాళులర్పించడం జరిగింది.

జోయతిరావు పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

సమగ్ర శిక్ష ఉద్యోగులకు వెంటనే జీతాలు చెల్లించండి

కూడేరు, నవంబర్ 28 ప్రభాతవార్త

స్థానిక మండల కేంద్రంలోని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు గత మూడు నెలలుగా సమగ్ర శిక్ష ఉద్యోగులకు జీతాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ కుటుంబాలను కూడా పోషించుకోలేని పరిస్థితులలో ఉండామని చాలీ చాలని జీతాలు కూడా ప్రతి వేల సిబ్బందికి అందజేయ కపోవడంతో సిబ్బంది కనీస అవసరాలైన ఇంటి అద్దె, తినడానికి నిత్యావ సరాలు, ఆఫీసుకు రానుపోను రవాణా, అనారోగ్య ఖర్చులు తీర్చుకోలేక తమ సమస్యలను ఇతరులకు చెప్పుకోలేక మనోవేదనతో బాధపడుతున్న సమగ్ర శిక్ష సిబ్బంది మంగళవారం సమ్మె నోటీసు మండల విద్యాశాఖ అధికారికి సాయి కృష్ణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంజినేయులు, కుంటన్న, ఆదాంబి, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరసన తెలియజేస్తున్న దృశ్యం

కరుటట్లపల్లి, నారాయణపురంలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన - వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

కూడేరు, నవంబర్ 28 ప్రభాతవార్త

స్థానిక మండల కేంద్రంలోని తిమ్మాపురం, నారాయణపురం గ్రామ పంచాయితీలలో భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాష్ట్ర ప్రజలకు అందజేస్తున్నటువంటి కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని మంగళవారం ఆయా గ్రామ పంచాయితీలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూడేరు మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఉరవకొండ నియోజకవర

04ATP28_04ATP28.qxd 28-11-2023 PM 11:29 Page 1

బిసిల వెన్ను విరుస్తున్న వైసీపీ

- దారి మళ్లించిన బిసి సబ్ ప్లాన్ నిధులు - రాష్ట్రంలో బిసి వర్గాలపై దాడులు - వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు - వైకాపా సర్కారుపై ధ్వజమెత్తిన కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, నవంబర్ 28 ప్రభాతవార్త

రాష్ట్రంలో నాలుగున్నర సంవత్సరాలుగా అధికారం చెలాయిస్తున్నటువంటి జగన్‌మోహన్ నేతృత్వంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు నుంచి బిసిల వెన్ను విరుస్తున్న పరిస్థితులు దాపురించాయని, మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ప్రజలకు తెలియజేసే విదంగా వివరిస్తున్నామని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు.

మంగళవారం పట్టణంలో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. వైకాపా పార్టీ అధికార రంచ ఏపట్టిన తర్వాత రాష్ట్రంలో బిసి వర్గాలపై దాడులకు పాల్పడు తున్నా ఏరని సర్పరులో మాత్రం చలనం లేదని ఆరోపించారు. బిసిల వెన్ను విరుస్తోందని, ఎందుకు తెలుపుతున్నామంటే దాదాపు 75,760 కోట్ల రూపా యలను బిసి సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించకిన ఘనత దక్కుతుం దన్నా రు. రిజర్వేషన్లు 34 శాతం నుంచి 24 శృతానికి తీసుకురావడానికి మరో సారి బిసి వర్గాలను మోసం చేస్తూ వెన్ను విరుస్తూ అనిచివేతకు గురి చేసిన టువంటి ఆలోచలను పూర్తి స్థాయిలో అమలు చేసిన ప్రభుత్వం జగన్ మోహ న్‌రెడ్డిది అని ఈ సందర్భగా తెలుపుతున్నామన్నారు. దాదాపు 14 లక్షల అసైన్డ్ భూములను మంత్రులు, వైసీపీ ఎమ్మెల్యేలు కబ్జాలకు గురి చేసిన టువం టి పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయన్నారు. బిసి భవనాలు 13, కమ్యు నిటీ హాల్స్ 1180, గత ప్రభుత్వంలో చేపట్టిన నిర్మాణాలను పూర్తి స్థాయిలో చిలిపివేసిన పరిస్థితులు రా ష్ట్ర వ్యాప్తంగా ఉన్నాయన్నారు. సీని యారిటీ ఉన్నవారిని తప్పించి ముఖ్య మంత్రి సామాజిక వర్గానికి రాజేందర్‌నాథ్‌రెడ్డిని డిజిపి స్థానంలో నియమించారని, బిసి ల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతోందన్నారు. రాష్ట్రంలో బిసిలపై రోజురోజుకు దాడులు జరుగుతున్నాయని, అందుకనే టిడిపి కూడా భవిష్యత్తుకు గ్యారె ంటీ కార్యక్రమం, మినీ ఎన్ని కల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు పథకాలలో బిసిల రక్షణ చట్టం ప్రక టించారని, తెలుగు దేశం పార్టీ అధికారం చేపట్టిన తర్వాత బిసిలకు రక్షణ కల్పిస్తూ చట్టం రూపొందించి తీసుకొస్తామ న్నారు. వైకాపా సర్కార్ అవలం భిస్తున్న నిరంకుశ వైఖరిని బిసి వర్గాల వారు గమనిస్తన్నారని, గత సార్వ త్రిక ఎన్నికల సందర్భంగా కొందరు బిసిలు మోసపో యిన పరిస్థితి ఉన్నా యని, ఎప్పుడెప్పుడు ఎన్నికలు స్తాయా, అరాచక ప్రసభుత్వాన్ని గద్దె దిం చుదామని, అరాచక పరిపాలన నుంచి అణచి వేత నుంచి దూరంగా పోవా లని సిద్ధంగా ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపాకు బిసి వర్గాలు గట్టిగా బుద్ధి చెప్పడా నికి సిద్ధంగా ఉన్నరన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కందికుంట

ఓటమి భయంతోనే ఓటర్ల జాబితాపై టిడిపి రాద్ధాంతం

- సీఎం జగన్‌తోనే సంక్షేమం అభివృద్ధి సాధ్యం - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, నవంబర్ 28 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమం, అభి వృద్ధి పాలనతో రానున్న ఎన్నికల్లో ఓటమి తప్పదన్న భయంతోనే కుంటి సాకులు వెతుకుతూ ఓటర్ల జాబితాపై రాద్ధాంతం చేస్తున్నారని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 35వ డివిజన్ పరిధిలోని 51వ సచివాలయం వద్ద వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై తొలుత పార్టీ జెండాను ఆవిష్కరి ంచి, అనంతరం సచివాలయం పరిధిలో ప్రజలకు చేకూరిన ఆర్థిక లబ్దిని వివరించే ప్లెక్సీని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా స్థానిక కార్పోరేటర్ కొండ్రెడ్డి రాధ, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమా వేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో సంక్షేమ పథకాలు అందాలంటే టిడిపికి చెందిన జన్మభూమి కమిటీ సభ్యులకు లంచాలు ఇస్తేనే అందే పరిస్థి తి ఉండేదన్నారు. అందుకు భిన్నంగా ముఖ్యమంత్రి వార్డు వాలెంటీర్లు, సచి వాలయ వ్యవస్థను నిర్మించి కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా అర్హ తే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. అదే విధంగా గతంలో చంద్రబాబునాయుడు అధికారంలోకి రావడం కోసం 600లకుపైగా హామీలను ఇచ్చి అధికారంలోకి రాగానే ఏ ఒక్క హామీని అమలు పర్చకుండా ప్రజలను మో సం చేశారన్నారు. అందుకు భిన్నంగా ముఖ్య మంత్రి జగన్ మోహ న్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నాలుగున్నర పాలనలో కోవిడ్ వంటి విపత్తు ఎదురైనా 98 శాతంపైగా హా మీలు అమలు చేశారన్నారు. టిడి పి పాలనకు వైసీపీ పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పాలనను తీసు కొచ్చి మరోమారు వైసీపీ ని అధికారంలోకి తీసుకు వద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ రామకృష్ణారెడ్డి, క్లస్టర్ కన్వీనర్ మధుసూధన్‌గౌడ్, కార్పోరేటర్లు సైఫుల్లా బేగ్, ఇషాక్, సచివాలయ కన్వీనర్లు భాస్కర్, జ్యోతి, మాజీ కార్పోరేటర్ చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు నరసిం హులు, అశ్వర్థం, లోకనా థ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ లబ్ది పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే అనంత

ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు

పెనుకొండ, నవంబర్ 28 ప్రభాతవార్త

అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహాత్మా జ్యో తిరావు పూలే వర్ధంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత తన కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాలులు అర్పించారు. బహుజన చైతన్య వేదిక ఆధ్వ్యంలో హై కోర్టు న్యాయవాది శివరామకృష్ణ తదితరులు రోడ్ల భవనాల శాఖ అతిథి గృహంలో చిత్రపటానికి పూలమాలలను వేసి నివాళులు అర్పించారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు పెన్నులను పంపిణీ చేశారు.

నివాళులు అర్పిస్తున్న సవిత

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ

పూలే చిత్రపటానికి పూల మాలలు వేస్తున్న బహుజన చైతన్య వేదిక నాయకులు

పూలే స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

బుక్కరాయసముద్రం నవంబర్ 28 ప్రభాతవార్త

మహాత్మ జ్యోతిరావు పూలే స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో కృషిచేశారని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. మంగళవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం దగ్గర ఉన్న పూలే విగ్రహానికి ఆయన వర్ధంతి సందర్భంగా పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లడుతూ జ్యోతిరావు పూలే పోరాటాలు, సంస్కరణలు ఆదర్శనీయమన్నారు. ఆయన ఆశయాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కొనసాగించారు. బీసీలకు ప్రత్యేకంగా కార్పొరేషన్లు ఏర్పాటు చేసి చైర్మన్లు, డైరెక్టర్లుగా నియమించారన్నారు. పూలే ఆలోచనలకు అనుగుణంగా పరిపాల నలో ముందకెళ్తూ దేశ ప్రజల దృష్టిని సిఎం జగనన్న ఆకర్షిస్తూన్నారు. ముఖ్యంగా మహిళలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించి, అత్యధిక సీట్లు వారికే కేటాయించడం గర్వంగా ఉందన్నారు. పూలే కలలుగన్న పాలన జగనన్నతో సాకారమైందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నాగరత న్మమ్మ, జడ్పిటీసీ నీలం భాస్కర్, సర్పంచు పార్వతి, ఎంపీటీసీ కాలవ వెంకటలక్ష్మి, అశోకుమార్, మిద్దెకుళ్ళాయప్ప, ముత్యాలుశీనా, పూలనారా యణస్వామి, రాష్ట్రమహిళా విభాగ కార్యదర్శి మనేరికొండమ్మ, జెసిఎస్ కన్వీనర్ బయపరెడ్డి మండల కన్వీకర్ నరేష్, వైస్ఎంపీపీ2 సాకేలక్ష్మి నారాయణ, చేపల సంఘం ప్రసిడెంటు మండ్లి నగేష్, రంగారాయల్, చాపల రమణ, చెదుళ్ళ సర్పంచు శ్రీనివాస్‌రెడ్డి ,మండల ఎస్సీ సెల్ కన్వీనర్ వరికూ టికాటమయ్య, రోటరీపురం గంగరాజు, నాగరాజు గాందీ నగర్ ప్రసాద్, పూల రంగా, తోపాటు పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.

పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళలు అర్పిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

రైతులకు నాణ్యమైన విద్యుత్ - ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి

కదిరి, నవంబర్ 28 ప్రభాతవార్త

రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సబ్‌స్టేషన్ల నిర్మాణాలు చేపడుతున్నారని ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రూరల్ మండల పరిధిలోని ముత్యాల చెరువు సమీపంలో నిర్మించిన సబ్ స్టేషన్‌ను వర్చువల్ విధానంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, ఎమ్మెల్యే, అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ..81.93 లక్షల రూపాయలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో రైతులకు అవసరమైన సబ్ స్టేషన్‌ను పూర్తి చేశామన్నారు. పెరిగిన విద్యుత్ వినియోగదారులకు తగ్గట్టుగా నూతన సబ్ స్టేషన్‌ను ప్రభుత్వం చేపట్టిందన్నారు. నియోజక వర్గంలో నాలుగు సబ్ స్టేషన్ల నిర్మాణం చేపడుతున్నామని, రెండు సబ్ స్టేషన్లు పూర్తి చేసి ప్రారంభించామాన్నారు. మిగిలిన సబ్ స్టేగషన్లను అందజేసి రైతులకు అందజేస్తామన్నారు. విద్యుత్ కొరతతో రైతులు ఎవరూ ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశ్యంతో వ్యవసాయానికి 9 గంటల విద్యుత్‌ను అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వంశీకృష్ణ, విద్యుత్ శాఖ డిఇ, మోసేస్, జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవంలో కలెక్టర్ అరుణ్ బాబు, ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి

కల్లబొల్లి మాటలు నమ్మకండి- అభివృద్ధిని చూడండి - ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి

నల్లచెరువు, నవంబర్ 28, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కె.పూలకుంట గ్రామ సచివాయంలో పరిధిలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పంఛా యతీ అధికారులు, ప్రజలు ఎమ్మెల్యే సిద్దారెడ్డికి ఘనంగా స్వాగతం పలికి సచివాలయంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ పథకాల డిస్ప్లె బోర్డును ఆవిష్కరి ంచారు. అనంతరం వైసిపి జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ ముఖ్యమ ంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తరువాత చేసిన అభివృద్ధిని చూడాలని, ప్రతిపక్షాలు చేస్తున్న కల్లబొల్లి మాటలు నమ్మవద్దని తెలియజేశారు. సచివాలయం పరిధిలో ప్రజలకు ఎంత లబ్ధీ చేకూరిందో తెలియపరిచే డిస్ప్లే బోర్డును చూస్తే తెలుస్తుందని ప్రతి ఒక్కరూ ఆ వివరాలు గమనించా లన్నారు. జగనన్న చేపట్టిన కార్యక్రమానికి ప్రతి ఒక్క వైసిపి కార్యకర్త చేసి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శకుంతల, మండల స్థాయి అధికారులు, ఎంపిపి రమణారెడ్డి, వైస్ ఎంపిపి నారాయణస్వామి, ఎంపిటిసి భాస్కర్‌రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ శంకర్, హైదర్‌వలి, ఆలయ చైర్మెన్ దేవరింటి భాస్కర్‌రెడ్డి, రఫీ, ఆలయ కమిటీ సభ్యులు గోవిందర్‌రెడ్డి, డైరెక్టర్ ఆదిమూర్తి, వైస్ చైర్మెన్ నాగభూషణ, జెఎస్‌సి కన్వీనర్ రాజశేఖర్, నరసింహులు, నాగభూషణ యాదవ్, శ్రీనాథ్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ యూసుఫ్, హరినాథ్‌రెడ్డి, ఆనందరెడ్డి, మహేశ్వరరెడ్డి, చెన్నకేశవరెడ్డి, మాజీ సర్పంచ్ అక్బర్ , ఆదెప్ప, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అభివృద్ధి పథకాల డిస్ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

జగన్ ప్రభుత్వం ప్రజలకు చేసిన కార్యక్రమాలు వివరిద్దాం - ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి

తనకల్లు, నవంబర్ 28, ప్రభాతవార్త:

మండల పరిధిలోని చీకటిమానిపల్లి గ్రామ సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో సోమవారం కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టి తర్వాత ప్రజలకు చేసిన మంచిని మనం ప్రతి కుటుంబాన్ని సందర్శించినప్పుడు వారికి చేసిన మేలును వివరించాలన్నారు. ఎటువంటి మధ్యవర్తిత్వం లేకుం డా నేరుగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ డిబిటి ద్వారా లబ్దిదారుల ఖాతాలో జమ చేయడం జరిగింది, దీని వల్ల లంఛగొండితనానికి, అధికార దుర్వినియోగానికి తావు లేకుండా పోతోందన్నారు. మరి ఈనాడు నిజంగా అర్హత కలి గిన ప్రతి ఒక్కరికీ నేరుగా సంక్షేమ కార్యక్రమాలు అందుతున్నాయంటే అది కేవలం జగనన్న ప్రభుత్వంలోనే సాధ్యమన్నారు. కాబట్టి జగనన్న మళ్ళీ మనం గెలిపిచుకోవాలని వారు ముఖ్యమంత్రిగా కొనసాగితే సంక్షేమ ము, అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎద్దుల మధుసూధన్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మెన్ ఈశ్వర్‌రెడ్డి, శ్రీనివాసులు నాయుడు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మెన్ రాందేశాయిరెడ్డి, నీలకంఠారెడ్డి, వెంకట్రెడ్డి, నాగభూషణ్‌రెడ్డి, మండల అధికారులు, ఈఓ ఆర్‌డి ఆనందయ్య, ఎంపిడిఓ పూలనరసింహులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

డిస్ప్లే బోర్డు సమాచారాన్ని ప్రజ లకు వినిపిస్తున్న ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి

వైసిపి జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి

టౌన్ బ్యాంకు నష్టాల్లో కూరుకుపోవడానికి కారకులెవరు..!

- లైసెన్సు రద్దు చేసుకుంటే వచ్చే రూ.2.94 కోట్లతో డిపాజిటర్లకు న్యాయం జరిగేనా? - గడువు పొడిగించుకుంటూ వెళతాంతప్ప లైసెన్సు రద్దు చేయమంటున్న రిజర్వు బ్యాంకు - ప్రజల నుండి రూ.2 కోట్లు మోండి బకాయిలు వసూళు లిక్విడేటర్‌కు సాధ్యమేనా? - రాజీనామాలు చేసి ఒక్కొక్కరుగా బాధ్యతల నుండ తప్పుకుంటున్న పాలకవర్గ సభ్యులు

ఉరవకొండ, నవంబర్ 28 ప్రభాతవార్త

ఎంతో ఉన్నతమైన లక్ష్యంతో ప్రారంభించగా అంచలంచెలుగా అభివృద్ధి చెంది 90 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కల్గిన ఉరవకొండ కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు మూతబడే స్థాయికి చేరుకోవడానికి కారకులెవరన్న ప్రశ్న నేడు తలెత్తుతోంది. రిజర్వు బ్యాంకు పరిధిలో కార్యకలాపాలు నిర్వహించే బ్యాంకు పూర్వపు పాలకవర్గాలు ఇష్టారాజ్యంగా వ్యవహరించి తీసుకున్న నిర్ణయాలు, వారి అడుగులకు మడుగులొత్తిన అధికారుల బాధ్యతారాహిత్యమే నేడు బ్యాంకు పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోవడానికి కారణమన్న వాదన వినిపిస్తోంది. పాలకవర్గ బాధ్యులు కొందరు బ్యాంకు ద్వారా ఇష్టారాజ్యంగా రుణాలు ఇప్పించడం, లోన్లను సక్రమంగా రికవరీ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవరించడం, అస్మదీయుల పేర్లతో బోగస్ రుణాలు పొందడం, దాదాపు 50 లక్షల రూపాయలను కొందరు సిబ్బందితో కలిసి కాజేయడంతోనే నేడు బ్యాంకు మనుగడే ప్రశ్నార్థకంగా మారుతోందని తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే...ఉరవకొండ పట్టణంలో 1934లో కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు ఏర్పాటుకాగా 2007లో రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా గుర్తింపు పొంది 4,700 మంది వరకు రిజిస్టర్డ్ సభ్యులతో దాదాపు 14 కోట్ల రూపాయల వరకు టర్నోవర్‌కు చేరుకుంది. అయితే పాలకవర్గాల అనాలోచిత, బాధ్యతా రాహిత్యమైన నిర్ణయాలతో నేడు బ్యాంకు మూతపడబో తుందని తెలుస్తోం ది. అధికార వైసీపీ పార్టీ బ్యాంకుపై పట్టు సాధించాలన్న ఉద్దేశంతో నష్టాల్లో కూరుకుపోయిన బ్యాంకు పాలకవర్గం ఎన్నికను ఈ ఏడాది జనవరిలో ఏకగ్రీవం చేసుకొని 99శాతం తమ పార్టీ వారికే కార్యవర్గంలో చోటు దక్కేలా వ్యూహం రచించి సక్సెస్ అయింది.

జనవరి 25న బ్యాంకు నూతన పాల కవర్గం కొలువుదీరింది. అయితే బ్యాంకు మనుగడ సాగించాలంటే ప్రజల నుండి కనీ సం 2 కోట్ల రూపాయలను షేర్ క్యాపిటల్ పెంచుకోవాలని నూత న పాక వర్గానికి ఆర్బీఐ బృహత్తరం లక్ష్యాన్ని నిర్దేశిస్తూ 6 నెలల గడువు విధిం చిం ది. అయితే ఆర్బీఐ ఇచ్చిన గడువులోగా నూతన పాలకవర్గం కేవలం 15 లక్ష ల రూపాయలు మాత్రమే షేర్ క్యాపిటల్ వసూళు చేయగలుగగా ఇంతకు మించి వసూళు చేయలేమని చేతులెత్తేసింది. దీంతో ఆర్బీఐ నవంబర్ 24 వరకు మరో మూడు నెలలు గడువు విధించగా ఆ గడువు ఇటీవలే ముగియ గా తాజాగా మరో 3 నెలల గడువును ఫిబ్రవరి వరకు విధించింది. ఇలాంటి పరిస్థితుల్లో తాము పాలకవర్గంలో కొనసాగితే డిపాజిటర్లకు సమాధానం చెప్పాల్సి వస్తుందన్న కారణంగా బ్యాంకు అధ్యక్షులు సాదు కుళ్లాయిస్వామి, మరో ఆరుగురు డైరెక్టర్లు రాజీనామా చేయడంతో బ్యాంకుకు నేడు పాలకవర్గమే లేని పరిస్థితులు నెలకొన్నాయి.

రుణ బకాయిలు రూ.2 కోట్లు రికవరీ ఎవరు చేస్తారు ? బ్యాంకు ద్వారా గృహాల మార్ట్‌గేజ్ కింద ఇచ్చిన 2.7 కోట్లు, బంగారు ఆభరణాల తాకట్టుపెట్టుకొని ఇచ్చిన 8 లక్షల రూపాయలు వసూళు కావాల్సి ఉండగా కొత్త పాలకవర్గం దాదాపు ఒక కోటి రూపాయల వరకు వసూళుచేసి డిపాజిటర్లకు రోజుకు 5వేల రూపాయల వంతున చెల్లింపులు చేసినట్లు చెబుతోంది. అయితే బ్యాంకు లైసెన్సు రద్దు అయితే ఇంకా మిగిలిపోయిన దాదాపు 2 కోట్ల రూపాయల బకాయిలు ఎవరు వసూళు చేస్తారన్న ప్రశ్న తలెత్తుతోంది. ఒక వేళ ఆ ర్బీఐ బ్యాంకు లైసెన్సు రద్దుకు ఆమో దించి లిక్విడేటర్‌ను నియమించినా పాలకవర్గం సపోర్టు లేకుండా రుణాల రికవరీ చేయడం సాధ్యమవు తుందా అన్నా సందేహాలు వ్యక్తమవుతున్నాయి. బ్యాంకులో ఎఫ్‌డీలు, ఆర్డీ లు, సీసీలు చేసి డిపాజిటర్లలో ఇప్పుడు 700 మందికి 4.2 కోట్ల రూపా యలు చెల్లించాల్సి ఉందని అయితే బ్యాంకుకు సంబంధించి ఆర్‌బీఐలో సెక్యూరిటీ డిపాజిట్లుగా 2.94 కోట్ల రూపా యలు ఉండగా బ్యాంకు 2 కోట్ల రూపాయలు నష్టాల్లో ఉందన్నారు. బ్యాంకు నుండి సెక్యూ రిటీ డిపాజిట్లు వెనక్కు తెచ్చుకున్నా డిపాజిటర్లందరికీ న్యాయం చేయాలంటే కచ్చితంగా మోండి బకాయిలు వసూళు చేయాల్సి ఉంటుంది.

పట్టించుకోని అధికార, ప్రతిపక్ష పార్టీలు, కమ్యూనిస్టులు : కాగా ఉరవకొండ కో ఆపరేటివ్ బ్యాంకు నిండా మునిగిపోయే పరిస్థితులు ఉండగా బ్యాంకులో పెట్టిన డిపాజిట్ల కోసం డిపాజిటర్లు గగ్గోలు పెడుతున్నా ఇటు అధికార వైసీపీ, ప్రతిపక్ష టీడీపీ, బీజేపీ, జనసేన, కాంగ్రెస్ పార్టీలుగాని, నిత్యం ప్రజల పక్షాణ వారి సమస్యలపై పోరాటాలు చేసే కమ్యూనిస్టు పార్టీలుగాని పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. రాజకీయ పార్టీలు స్పందించి తమకు న్యాయం జరిగేలా మా పక్షాణ నిలబడాలని డిపాజిటర్లు కోరుతున్నారు. లేకపోతే అవసరానికి పనికి వస్తుందనుకున్న డిపాజిట్ సొమ్ము తిరిగిరాక తమకు ఆత్మహత్యలే శరణ్యమవుతాయని వారు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆడపిల్లల పెళ్లిళ్లకోసమని, చదువుకోసమని, ఇల్లు కట్టుకోవాలని, వ్యాపారాలు పెట్టుకోవాలని బ్యాంకులో డిపాజిట్ చేశామని నేడు డబ్బులు చేతికందకపోవడంతో తమ పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని అంటున్నారు.

ఉరవకొండ కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు

బ్యాంకు వద్ద ఆందోళన చేస్తున్న కొందరు డిపాజిటర్లు (ఫైల్ ఫోటో)

టిడిపినే లక్ష్యంగా ఓట్ల తొలగింపు

- ప్రజలు ఎప్పటికప్పుడు తమ ఓటు ఉందో లేదో చెక్ చేసుకోవాలి - ఢిల్లీ వెళ్లి ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు - ఎమ్మెల్యే ప్రోద్భలంతోనే ఫామ్ 8 ద్వారా ఓట్ల తొలగింపు ప్రక్రియ - మీడియా సమావేశంలో మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి

అనంతపురం అర్బన్, నవంబర్ 28 ప్రభాతవార్త

టిడిపినే లక్ష్యంగా చేసుకుని ఓట్ల తొలగింపు ప్రక్రియ, చేపడుతున్నారని అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి ఆరోపించారు. మంగళవారం అనంతపురం అర్బన్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం విశ్వాసం కోల్పోయిందని, తిరిగి అ ధికారంలోకి రావడానికి కుట్రలు కుతంత్రాలు తెరలు లేపారని, ప్రతిపక్షాలపై కేసులు పెట్టడం, అనగదొక్కడం లాంటి చర్యలకు పాల్పడుతూ తెలుగుదేశం పార్టీ అనుచరుల, కార్యకర్తలను ఓట్ల తొలగింపు చేపట్టారని, అలాగే యదేచ్ఛగా దొంగ ఓట్లు చేర్పిస్తున్నారని, పార్టీ శ్రేణులు ప్రతి ఇంటికీ వెళ్లి వివరాలు సేకరించినప్పుడు వాస్తవాలు బయటకు వస్తున్నాయని పేర్కొన్నారు. ఓట్లు జంబ్లింగ్ చేస్తూ ఇంటిలో సభ్యులవి ఒక బూతులో కుటుంబ పెద్దవి మరో బూతులో చేరుస్తున్నారని ఆరోపించారు. నగరంలో ఫారం 8 ద్వారా ఎమ్మెల్యే అనంత ప్రోద్భలంతో ప్రతి బూతులో 20 నుంచి 30 ఓట్ల తొలగింపుకు శ్రీకారం చుట్టారని, ఆధారాలతో సహా వివరించారు. ఎమ్మెల్యే అనంత ప్రజాస్వామ్యంలో ఇది మంచి పద్ధతి కాదని ఏకపక్షంగా ఓట్ల తొలగింపుకు శ్రీకారం చుట్టడం నగరంలోని ప్రోత్భలంతోనే జరుగుతోందన్నారు. ఎలక్షన్ కమిషన్‌ను, ఎస్పీని కలిసి ఫామ్ 8 ద్వారా ఓట్ల తొలగింపుపై ఫిర్యాదు చేస్తామన్నారు. యతేచ్ఛగా దొంగ ఓట్లు చేర్చే ప్రక్రియ కూడా ప్రారంభమైందన్నారు. 147 బూతుల్లో 52 ఓట్లు ఉన్నట్లు పేర్కొన్నారు. ఒక్కొ బూతులో 100 నుంచి 200 ఓట్లు చేర్చడం లేదా తొలగించడం చేస్తున్నారని, ఎమ్మెల్యే ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించాలని హితవు పలికారు. అధికారులు అధికార పార్టీ అడుగులకు మడుగులు ఒత్తకుండా జాగ్రత్తగా ఉండాల ని, అధికారం శాశ్వతం కాదని గుర్తుంచుకోవాలన్నారు.

ప్రజలంతా ఎప్పటికప్పుడు తమ ఓటు చెక్ చేసుకోవాలి : దేశంలో ఎ క్కడ లేని పరిస్థితులు రాష్ట్రంలో ఉన్నాయని, ఎవరి ఓటు ఉందో.. ఎవరి ఓటు లేదో తె